ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 62 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి గురువారం 02 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02

# దార్శనికుడు సీఎం చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రానికి శాశ్వత రాజధాని






- వింజమూరులో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు
- పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తదితరులు
- రాష్ట్ర చరిత్రలో ఈరోజు చరిత్రాత్మక రోజు
- అమరావతికి చట్టబద్దత కల్పించడం రాష్ట్ర ప్రజలందరి అదృష్టం
- ఎన్ని ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆగలేదు
- నిత్యం ప్రజల కోసం పని చేసే నాయకుల పాలనలో ఉండటం మనందరి అదృష్టం
- సీఎం కష్టంలో మనం పది శాతం పడినా 2029లో మళ్ళీ మనదే విజయం : ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

రాష్ట్ర అభివృద్ధి ప్రదాత అమరావతి నిర్మాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి ఏర్పడనుండటం చరిత్రాత్మక విషయమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, జిల్లా ఇంచార్జి మంత్రి ఫరూక్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా వేదిక బహిరంగ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. దేశంలో రాజధానికి చట్టబద్ధత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని, అందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఇకపై ఎవరు వచ్చినా రాజధానిని ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా వాటన్నింటిని అధిగమించి అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్నారని కొనియాడారు. సీఎం ఢిల్లీకి వస్తే ఒక్క క్షణం కూడా ఖాళీగా ఉండరని, నిత్యం కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు ప్రాజెక్టులు తెస్తుంటారన్నారు. దేశంలో 4 వేలు, 6 వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబుని, రాష్ట్రంలో నెలకు 64 లక్షల మంది పింఛనుదారులకు 2,800 కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 3 లక్షల మందికి 131 కోట్లు ఖర్చు చేస్తున్నారని వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ కింద మూడు విడతల్లో 20 వేలు దీపం -2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేశారని చెప్పారు. 30 ఏళ్లుగా వృధాగా పడి ఉన్న ×ఖీఖీజూ కిసాన్ సెజ్ భూముల్లో ప్రస్తుతం 7-8 కంపెనీలు దాదాపు పది వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని అన్నారు. లక్ష కోట్ల బిపిసిఎల్ కంపెనీ, ఇండోసోల్ తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా 10060 ఉద్యోగాలతో జాబ్ క్యాలండర్ విడుదల చేసారని చెప్పారు. ఇలాంటి కూటమి ప్రభుత్వంలో పనిచేయడం తమకు చాలా సంతోషంగా ఉందని, సీఎం పడే కష్టంలో 10 శాతం పడినా 2029లో మళ్ళీ మనదే విజయమని స్పష్టం చేశారు. పార్టీకి కార్యకర్తలే స్తంభాలని ఆయన కొనియాడారు.

## అక్టోబరు నాటికి వింజమూరు పాతూరు చెరువుకు నీళ్లు

- సోమశిల నీటితో చెరువును నింపేందుకు రూ.34 కోట్లు మంజూరులి
- చెరువు అభివృద్ధికి శ్రమించిన వింజమూరు ప్రజలకు సీఎం అభినందనలు
- ఉదయగిరిలో రెండు రక్షణ పరిశ్రమలు ఏర్పాటు
- పర్యాటకంగా ఉదయగిరి కోట అభివృద్ధికి కృషి : సీఎం చంద్రబాబునాయుడు



## ముఖ్యమంత్రి వింజమూరు పర్యటనలో ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రసంగం

- రెండు తెలుగు రాష్ట్రాలకు సీఎం చంద్రబాబు ఒక వరం
- 21 నెలల్లో ఉదయగిరిలో అభివృద్ధి, సంక్షేమానికి 1200 కోట్లు ఖర్చుచేశాం
- ఉదయగిరి నియోజకవర్గంలో రెండు రక్షణ రంగ పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయి
- 40ఏళ్ల ఉదయగిరి ప్రజల కలలను నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు
- రానున్నరోజుల్లో ఉదయగిరి రూపురేఖలు పూర్తి మార్చేందుకు కృషి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



# ఏపికి అమరావతే ఏకైక రాజధాని



- ఎవరూ అంగుళం కూడా కదల్చలేరు
- పార్లమెంటులో బిల్లుపై స్పందించిన సీఎం
- చేనేతలకు అండగా దండగా ప్రజా ప్రభుత్వం
- రాష్ట్రంలో 5 చోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు
- సుపరిపాలనా మహాయజ్ఞాన్ని అడ్డుకుంటే సహించేది లేదు
- రాష్ట్రంలో కొందరు చేసేవి హిట్ అండ్ రన్ నేర రాజకీయాలు
- నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

నెల్లూరు, ఏప్రిల్ 1: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అమరావతే ఏకైక రాజధాని అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎవరూ అంగుళం కూడా రాజధానిని కదల్చలేరని ఆయన అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి... ప్రజావేదిక సభలో ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని.. లోక్‌సభలో చట్టబద్దత బిల్లుకు ఆమోదం పొందటం ఆంధ్రులకు దక్కిన గౌరవమని సీఎం అన్నారు. బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షేపించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆ పార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఎడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

**సంక్షేమానికి పెద్దపీట :** ప్రతీ నెలా మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతీ నెలా రూ.2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు.

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో 'గిరి' ముఖ్యమంత్రి సభ విజయవంతం

**- మరోసారి సత్తా చాటిన గిరి ఎమ్మెల్యే సురేష్**

**నెల్లూరు విజ్ఞాన్ పత్రిక రిపోర్టర్** వింజమూరు ముఖ్యమంత్రి సభ విజయవంత అవడంతో మరోసారి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సత్తా మరోసారి రుజువైంది. భారీ జన సమీకరణతో ముఖ్యమంత్రి ఆనందానికి హద్దు లేకుండా పోయింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాతూరు చెరువును బాగుచేసుకునేందుకు వింజమూరు ప్రజలు చూపిన చొరవను నేను ఎప్పుడూ మరచిపోనని, 30ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో తాను చేపట్టిన జన్మభూమి స్ఫూర్తిని వింజమూరు ప్రజలు మళ్లీ గుర్తుచేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా వింజమూరు ప్రజలను అభినందించారు.



## వన్ మంత్... వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్" పై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ను అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు



# రాష్ట్రానికి ఒకే రాజధాని - అది అమరావతి

- అమరావతి బిల్లుకు ఆమోదం లభించడం పట్ల ఎమ్మెల్యే ప్రశాంతమ్మ హర్షం
- సీఎం చంద్రబాబు నాయకత్వం, విజన్ తో రాష్ట్రానికి భద్రత
- ప్రధాని నరేంద్ర మోదీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం రాష్ట్రానికి మరువలేని రోజని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి అవిరళ కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# ఏపికి అమరావతే ఏకైక రాజధాని

పోరుగున తమిళనాడులో కేవలం రూ. వెయ్యి మాత్రమే పెన్షన్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానం తోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్ లో తల్లికి వందనం కింద ఆర్థిక సహకారం అందించామని.. ఈ ఏడాది జూన్ లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత సిలెండర్లను ఇస్తున్నామని త్వరలోనే ప్రతీ ఇంటికీ పైప్ ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. దీని కోసం ఏడాదికి రూ.2400 సబ్సీడిని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సుగా రూ.1300 కోట్లను ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

**జువ్వలదిన్నెపై దుష్ప్రచారం :** ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పాతచెరువుకు సోమశిల కాలువ నుంచి నీటిని తరలించేందుకు రూ.34 కోట్లతో పనులు చేపడతామని దీనిపై తక్షణం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి చెరువును నింపుతామని భరోసా ఇచ్చారు. నీటి భద్రత కోసం స్థానిక వింజమూరు ప్రజలు వేసిన ఒక్క అడుగుకు ప్రజా ప్రభుత్వం వంద అడుగులు ముందుకు వేసి తోడుగా నిలబడుతుందన్నారు. రూ.70 లక్షల వ్యయంతో చెరువును పునరుద్దరణకు తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. నీటి సంరక్షణ కోసం ప్రజలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని .. రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ సెంటర్ తో పాటు రక్షణ పరికరాలు, మానవ రహిత విమానాలు తయారవుతాయని .. ఇఫ్కో సెజ్ లో ఏర్పాటు కానున్న సౌర ఫలకాల తయారీ సహా వేర్వేరు పరిశ్రమల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 2018 లోనే కేంద్రానికి లేఖ రాసి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రూ.285 కోట్లతో దీని నిర్మాణం చేపట్టామని.. దీనిని వక్రీకరించి కొందరు హిట్ అండ్ రన్ నేరాల రాజకీయం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. 2019-24 మధ్య జరిగిన అరాచక, విధ్వంస పాలన కొనసాగిందని అలాంటి వ్యక్...

## వన్ మంత్... వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్' పై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ను అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు

వింజమూరు, ఏప్రిల్ 1 : నెల్లూరు జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న వన్ మంత్... వన్ విలేజ్... ఫోర్ విజిట్స్ " కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు మెచ్చుకున్నారు. వింజమూరు ప్రజా వేదిక సభలో సీఎం ప్రత్యేకంగా ఈ కార్యక్రమంపై ప్రస్తావించారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగు సార్లు రెవెన్యూ అధికారులు పర్యటించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు కృషి చేస్తారని, దీంతో రెవెన్యూ సమస్యలు చాలావరకు తగ్గుముఖం పడతాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఎగ్జిబిషన్ స్టాల్స్ ను పరిశీలించిన సీఎం ఛాంపియన్ ఫార్మర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం కూడా జిల్లాలో బాగా అమలు చేస్తున్నారని, వ్యవసాయ రంగంలో రైతులను చైతన్యపరిచేందుకు, నూతన విధానాలను ఛాంపియన్ ఫార్మర్ల ద్వారా ఇతర రైతులకు పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్, ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమాలను సీఎం ప్రత్యేకంగా పేర్కొంటూ కలెక్టర్ హిమాన్షు శుక్ల ను అభినందించారు.

# అక్టోబరు నాటికి వింజమూరు పాతూరు చెరువుకు నీళ్లు



వింజమూరు, ఏప్రిల్ 1 : పాతూరు చెరువును బాగుచేసుకునేందుకు వింజమూరు ప్రజలు చూపిన చొరవను నేను ఎప్పుడూ మరచిపోనని, 30ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో తాను చేపట్టిన జన్మభూమి స్ఫూర్తిని వింజమూరు ప్రజలు మళ్లీ గుర్తుచేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా వింజమూరు ప్రజలను అభినందించారు. బుధవారం వింజమూరులో పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం మార్గమధ్యలో పాతూరు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సభలో సీఎం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ "70లక్షలు ఖర్చుపెట్టి రాత్రింబవళ్లు ప్రొక్లెయినర్స్, ట్రాక్టర్లు పెట్టి పాతూరు చెరువును అభివృద్ధి చేశారు. బ్రహ్మాండమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి చెరువును, చెరువు కట్టను అందంగా తయారుచేశారు. మీరు ఒక అడుగు వేస్తే...నేను వంద అడుగులు వేస్తాను" అని సీఎం చంద్రబాబు వింజమూరు ప్రజల స్ఫూర్తిని అభినందించారు. ప్రజల పనితీరును మెచ్చిన సీఎం, వెంటనే సోమశిల కాలువ నుంచి పాతూరు చెరువుకు నీటిని తీసుకొచ్చేందుకు రూ.34 కోట్లు మంజూరు చేశారు. ఆరునెలల్లో పనులు పూర్తి చేసి ఈ ఏడాది అక్టోబర్ లోపు పాతూరు చెరువును సోమశిల నీటితో నింపుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నీటి వలన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని





చెప్పారు. తాగునీరు, సాగునీరు పుష్కలంగా లభిస్తాయన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్, ఉదయగిరిలో అనద్రోన్ సిస్టమ్స్ అనే రెండు రక్షణ రంగ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటితో ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. ఒకప్పుడు ఉదయగిరి అంటే వలసలు వెళ్లే ప్రాంతమని, ఇప్పుడు పరిశ్రమలకు గమ్యస్థానంగా ఉదయగిరిని తీర్చిదిద్దుతామని, బయటప్రాంతాల్లో ఉన్న ఉదయగిరి వాసులందరూ తిరిగి ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకురావాలని సీఎం పిలుపునిచ్చారు. అలాగే ఉదయగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

## రాష్ట్రానికి ఒకే రాజధాని - అది అమరావతి



ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు విజన్‌తో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి మరియు అమరావతి లక్ష్య సాధనలో యువ నాయకుడిగా నారా లోకేష్ చూపుతున్న చొరవ, పట్టుదల హర్షించదగ్గ విషయమని చెప్పారు. మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్... మన రాజధాని అమరావతి అని గర్వంగా చాటాలన్నారు. అమరావతి కోసం దీర్ఘకాలంగా పోరాడిన రైతుల త్యాగాలు ఇందుకు ప్రధాన కారణమని, ఈ చట్టబద్ధతతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని ఆమె ఆకాంక్షించారు.

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో 'గిరి' ముఖ్యమంత్రి సభ విజయవంతం

**- మరోసారి సత్తా చాటిన గిరి ఎమ్మెల్యే సురేష్**

బుధవారం వింజమూరులో పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం మార్గమధ్యలో పాతూరు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సభలో సీఎం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ "70లక్షలు ఖర్చుపెట్టి రాత్రింబవళ్లు ప్రొక్లెయినర్స్, ట్రాక్టర్లు పెట్టి పాతూరు చెరువును అభివృద్ధి చేశారు. బ్రహ్మాండమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి చెరువును, చెరువు కట్టను అందంగా తయారుచేశారు. మీరు ఒక అడుగు వేస్తే...నేను వంద అడుగులు వేస్తాను" అని సీఎం చంద్రబాబు వింజమూరు ప్రజల స్ఫూర్తిని అభినందించారు. ప్రజల పనితీరును మెచ్చిన సీఎం, వెంటనే సోమశిల కాలువ నుంచి పాతూరు చెరువుకు నీటిని తీసుకొచ్చేందుకు రూ.34 కోట్లు మంజూరు చేశారు. ఆరునెలల్లో పనులు పూర్తి చేసి ఈ ఏడాది అక్టోబర్ లోపు పాతూరు చెరువును సోమశిల నీటితో నింపుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నీటి వలన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. తాగునీరు, సాగునీరు పుష్కలంగా లభిస్తాయన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్, ఉదయగిరిలో అనద్రోన్ సిస్టమ్స్ అనే రెండు రక్షణ రంగ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటితో ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. ఒకప్పుడు ఉదయగిరి అంటే వలసలు వెళ్లే ప్రాంతమని, ఇప్పుడు పరిశ్రమలకు గమ్యస్థానంగా ఉదయగిరిని తీర్చిదిద్దుతామని, బయటప్రాంతాల్లో ఉన్న ఉదయగిరి వాసులందరూ తిరిగి ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకురావాలని సీఎం పిలుపునిచ్చారు. అలాగే ఉదయగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**-సి.ఐ.టి.యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్..!**

కార్మిక పోరాటాలతో సాధించి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను 2026 ఏప్రిల్ 1 నుండి అమలుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కోడ్ లను అమలును నిలిపివేయాలని నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు "ఏప్రిల్ "1వ తేదిని బ్లాక్ డే గా పాటించాలని పిలుపు నివ్వడంతో, పిలుపులో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరులో బుధవారం రోజు సి.ఐ.టి.యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం కార్మికుల కోసం వేతన కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ 2020, అనే నాలుగు కార్మిక చట్టాలను గత సంవత్సరం నవంబర్ 21న అమల్లోకి తెచ్చిందని, ఈ చట్టాలు అమలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిబంధన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలు




పునరుద్ధరించాలని, ఆ చట్టాలు అమలులోకి వస్తే కార్మికులు పూర్తిగా ఇబ్బందుల పాలవుతారని వెంటనే ఆ చట్టాలను నిలుపుదల చేయాలని, డిమాండ్ చేస్తూ సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి, సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, కెవిపిఎస్ అధ్యక్ష,కార్యదర్శులు అడపాల ప్రసాద్,ఏంబేటిచంద్రయ్య,ఎస్. ముత్యాలయ్య, ఆటో సంఘ నాయకులు వి.మనోహర్ రెడ్డి,ఎం.రాజయ్య,కె.డేవిడ్,ఏ.శివ, డి.ప్రసన్న,నాని,వి.భాస్కర్ రెడ్డి,జి.సీను తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామములో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి



**బాబు ఏసిపోగు..విజ్ఞాన దిన పత్రిక రిపోర్టర్** ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామములో ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ దేవధాయ మరియు ధర్మాదాయ శాఖమాత్యులు శ్రీ అనం రామనారాయణరెడ్డి అదేనుసారం కరటంపాడు గ్రామ టీడీపీ పార్టీ కార్యదర్శి కోసూరు చెన్నయ్య ఆధ్వర్యంలోఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్స్ లబ్ధిదారులు కు పంచడం జరిగింది. చెన్నయ్య మాట్లాడుతూ టీడీపీ పార్టీ అధికారం లోకి వచ్చిన తొలి సంవత్సరం లోనే సామజిక పెన్షన్ లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారిదే నని తెలిపారు..అయన వెంట గ్రామ టీడీపీ నాయుకులు పాల్గొనడం జరిగింది.

## కృపా సేవా చారిటబుల్ ట్రస్ట్ సొంత నిధులతో ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు బ్రెడ్, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ..



నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు 01/04/2026 వ తేదీ బుధవారం రోజున కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో అలాగే ఈరోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.డి.పి.ఒ. ూఖ.మహబూబి చేతులమీదుగా బ్రెడ్,బిస్కెట్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.. ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ:- మా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల యొక్క సొంత నిధులతో వెచ్చించి ప్రతి నెల ఒకటో తారీఖున గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న పేషెంట్లకు బిస్కెట్లు,వాటర్ బాటిల్స్ ప్రతి నెల క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్న కార్యక్రమం మా ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలతో ఈ ప్రోగ్రాం చేస్తున్నామని తెలియజేశారు దాదాపు 100 మంది రోగులకు బిస్కెట్లు మరియు బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే ఈరోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.డి.పి.ఒ. ూఖ.మహబూబి కి కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, సభ్యులు కసుకుర్తి కోటేశ్వరరావు, పర్వతాల రమేష,పేయ్యల రమణయ్య, పెరిమేటి చెంచయ్య, చవల సురేంద్ర, కోడి శివ తదితరులు పాల్గొన్నారు...

# గోకివాడ గ్రామపంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగిసినందున సర్పంచ్ కు వార్డు మెంబర్లకు సన్మానం





**విజ్ఞాన పత్రిక రాశీబిల్లి రిపోర్టర్ కోట్ని బాబురావు** గోకివాడ పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్ల పదవీ కాలం త్వరలో ముగుస్తున్న సందర్భంగా నూతన సచివాలయ భవన సమావేశ మందిరం నందు చివరి సమావేశం ఏర్పాటు చేసి 5 సంవత్సరాల లో గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యమాల పై చర్చించి కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఏ పనులు పూర్తి చేశాము ఇంకా మనం చేయని పనులు ఏమిటనేవి చర్చించడం జరిగింది.పారిశుధ్యం నూతన రోడ్లు డ్రెయిన్లు నిర్మాణం వీధి దీపాల నిర్వహణ ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందించడం అతీవస్త్రం వారి ద్వారాను స్వంతంగానూ సుమారు 500 కొబ్బరి మొక్కలు నాటడం శ్రీ లోవాంబికా అమ్మవారి గుడి గ్రామస్తులు దాతలు సహకారంతో నిర్మించడంలో సహాయపడటం మురుగు నీరు నిల్వలేకుండా చేయడం మొదలగు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగినట్లు సర్పంచ్ శారద సూర్యనారాయణ తెలియజేయుట జరిగింది.పాలక వర్గ సభ్యులను నూతన వస్త్రములతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు గ్రామ పెద్దలు సేనాపతి సూరిబాబు ద్వారపురెడ్డి గోవిందరావు సిరసపల్లి రామారావు పందుల శ్రీనివాసరావు పందుల అప్పారావు ద్వారపురెడ్డి అప్పలనాయుడు ఎనర్జీస్ నీరుకొండ అప్పారావు సచివాలయ సిబ్బంది పాల్గొని అనంతరం భోజన కార్యక్రమం చేయటం జరిగింది

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణి చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు



**ఏసిపోగు బాబు విజ్ఞాన దిన పత్రిక రిపోర్టర్ ఆత్మకూరు.** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారి సూచనల మేరకు ఈరోజు ఆత్మకూర్ మున్సిపాలిటీ 3వ వార్డు మరియు 21 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు సర్వేపల్లి పరిశీలకులు దావా పెంచల రావు గారు మరియు షేక్ గౌస్ భాషా, శ్రీరాములు,టిడిపి నాయకులు మరియు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# తప్పెవరిది?

మన అమ్మా –నాన్నలు
పది మంది బిడ్డల్ని పెంచగలరు
కానీ... అదే పది మంది బిడ్డలు కలిసి
పెరిగి పెద్ద వాళ్లైన తర్వాత
ఉన్న అమ్మా –నాన్నను
పెంచలేకపోతున్నారు
అసలు లోపం ఎక్కడుంది?
ఏ స్వార్థం చూసుకోకుండా
స్వచ్ఛమైన ప్రేమతో పెంచిన
బిడ్డలే సర్వస్వమని తలచిన
అమ్మా – నాన్నదా?

మీరు పుట్టించిన పాపానికి
అన్నీ తల్లిదండ్రులే చూడాలి
అదే సహజధర్మమని చెప్పే
ఇప్పుడున్న బిడ్డలదా?
అక్కున చేర్చుకొని
ఆశ్రయించాల్సిన కొడుకే
అమ్మను ఆశ్రమానికి నెట్టేస్తున్నాడు
తమ చేతికి ఎదిగినకొడుకు
పెళ్లి అనే బంధంతో
భార్య తన చెంతకు చేరగానే
అమ్మా – నాన్నను
ప్రక్కన పెట్టేస్తున్నారు
ఇదెంత వరకు న్యాయం?
అసలు తప్పెవరిది?



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

## కారంపూడి శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వారి సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు



**విజ్ఞాన దినపత్రిక,మణికుమార్, కారంపూడి (ఏప్రిల్ :2 )** శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వారి సౌజన్యంతో కంపెనీ ముందు గల మెయిన్ రోడ్డు ప్రక్కన చలివేంద్రం శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఇన్చార్జి శ్రీ వి రాజేంద్రప్రసాద్ గారు ప్రారంభించి పరిసర ప్రాంత ప్రజలందరికీ మరియు వినుకొండ మరియు కారంపూడి మెయిన్ రోడ్డు పై ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణికులందరికీ చల్లని మజ్జిగ మరియు చల్లని మంచినీరు పంపిణీ చేసి చలివేంద్రం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులందరూ మరియు శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు మరియు శ్రీ నరసింహపురి పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## ఘనంగా సర్పంచ్ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**విజ్ఞాన దినపత్రిక, మణికుమార్, కారంపూడి (ఏప్రిల్ :2 )** ఘనంగా సర్పంచ్ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం కారంపూడి మండలం, ఒప్పిచర్ల లోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రేపటితో పంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో ముందుగా ఒప్పిచర్ల గ్రామంలో సర్పంచ్ పుష్పలత, శివరామ్ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య పాల్గొన్నారు. ఇప్పటివరకు గ్రామ సర్పంచ్, వార్డ్ నెంబర్స్ అందించిన సేవలను అయన అభినందించారు. సేవలు అందించిన సర్పంచ్‌కు గ్రామస్తులు శాలువాలతో సన్మానం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత శివరామ్ మాట్లాడుతూ సర్పంచ్ పదవి కాలంలో నేను చేసే ప్రతి పనికి గ్రామ ప్రజలు చాలా బాగా సహకారం అందించారని గుర్తు చేసుకున్నారు. గ్రామ ప్రజలు మమ్మల్ని చాలా బాగా ఆదరించారని అయన అన్నారు. సర్పంచ్ పదవి కాలం అయిపోయినా కూడా ప్రజలకు ఎల్లప్పుడూ సేవలోనే ఉంటానంటూ గుర్తు చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, తెదేపా నాయకులు, పెద్దలు తదితరులు పాలుగోన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ కి మత్స్యకారుల బోట్ల సమస్యపై అర్జీ సమర్పించిన.. మత్స్యకార నాయకులు.

**-జనసేన మత్స్యకారుల విభాగ రాష్ట్ర కార్యదర్శి శ్రీను ఆధ్వర్యంలో వినతి పత్రం**

**నెల్లూరు విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్( సివిఆర్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ నెల్లూరు పర్యటన సందర్భంగా, కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో మత్స్యకార నాయకులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి కోడింగారి శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ మత్స్యకార అధ్యక్షుడు ప్రళయకావేరి రవి, కావలి అధికార ప్రతినిధి రుషికేశ్ పాల్గొన్నారు. మత్స్యకారులు తమ సమస్యలను వివరించడంతో పాటు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసే అవకాశాన్ని కల్పించవలసిందిగా మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ , ఈ విషయాన్ని తప్పక పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తానని, అలాగే జనసేన పార్టీ తరఫున మత్స్యకార సమస్యపై చర్చించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా పక్క రాష్ట్రాలకు చెందిన హై స్పీడ్ బోట్లు సముద్రంలో అక్రమంగా ప్రవేశించి మత్స్య సంపదను దోచుకోవడం, మత్స్యకారుల పడవలు మరియు వలలను ధ్వంసం చేయడం వలన భారీ ఆస్తి నష్టం కలుగుతోందని తెలిపారు. తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, బాపట్ల జిల్లాలకు చెందిన తీరప్రాంత మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఇటీవల మత్స్యకారుల రక్షణ కోసం చర్యలు తీసుకొని నాలుగు హై స్పీడ్ బోట్లను పట్టుకొని జువ్వలదిన్నె



ఫిషింగ్ హార్బర్‌లో ఉంచినప్పటికీ, ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలను పక్కనబెట్టి మార్చి 17 అర్ధరాత్రి సమయంలో ఆ బోట్లను విడుదల చేయడం పట్ల మత్స్యకారుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని తెలిపారు. మత్స్యకారుల భద్రత మరియు జీవనోపాధి పరిరక్షణ కోసం మెరైన్ సర్వీసును బలోపేతం చేయాలని, మత్స్యకారులకు 4–5 హై స్పీడ్ సెక్యూరిటీ బోట్లు అందిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ , ఈ అంశాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం స్థాయిలో చర్చించి పరిష్కారం కనుగొనేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మత్స్యకారుల తరఫున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజధానిగా ఇక అమరావతి..!

**-లోక్ సభలో ఆమోదం సర్వత్ర హర్షం.. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు**
**- కందికట్ల రాజేశ్వరి బీజేపీ**



**నెల్లూరు... ఏప్రియల్. 1(విజ్ఞాన్ ప్రతినిధి )** ఇక మన రాష్ట్ర రాజధాని అమరావతి అన్ని చెప్పుకొన్నెందుకు గర్వ పడవచ్చని బుధవారం లోక్ సభలో అమరావతి రాజధాని గుర్తిస్తూ లోక్ సభ అమోదించిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు బీజేపీ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి ముఖ్యం గాఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్టానికీ పదేళ్లు హైదరాబాద్ రాజధానికొనసాగిందని గుర్తు చేశారు... అయితే రాష్ట్రము ఏర్పడి పదేళ్లు గడిచి న విషయం తెలిసిందేనని గత కొన్ని సంవత్సరాలనుండి రాజధాని విషయం లో ఏర్పడ సంధిగ్దత నేటి తో తొలగి పోయిందని తెలిపారు.. రాష్ట్రము లో ఉన్న కూటమి ప్రభుత్వం అమరావతి ని రాజధాని గా గుర్తించి చట్ట బద్దత కోసం రాష్ట్ర క్యాబినెట్ చేసిన తీర్మానం నేడు కేంద్రం లోని యన్ ఎన్ డి ఏ ప్రభుత్వం లోక్ సభలో అమోదించడం రేపు రాజ్యసభ లోను ఆమోదం వస్తుందని ఇక ఆంధ్ర ప్రదేశ్ రాజధాని"అమరావతి అని గర్వం గా చెప్పుకోవచ్చని ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ కీ హోం మంత్రి అమిత్ షా కు మరోసారి రాష్ట్ర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు....

## స్వామియే శరణం అయ్యప్ప

నెల్లూరు నగరం వేదాయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర శ్రీ స్వామి అయ్యప్ప దేవ స్థానం నందు బుధవారం ఫంగుణి ఉత్తర నక్షత్రము. ఉత్సవాలు ఘనంగా జరిగాయి శ్రీ అయ్యప్ప స్వామి



వారి జన్మ నక్షత్రం పురస్కరించుకొని కేరళ సంప్రదాయ బద్ధంగా శ్రీ స్వామివారికి విశేష అభిషేకములు, పుష్పాభిషేకం,అనంతరము భక్తులకు అన్న ప్రసాదము వితరణ జరిగింది. మహాలక్ష్మి అమ్మవారి ఫంగుణి ఉత్తర ఉత్సవం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జన్మ నక్షత్రము అనగా మహాలక్ష్మి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా శ్రీ గురువాయురప్ప మహావిష్ణు దేవస్థానంలోని మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు తిరుమంజనములు, పుష్పాభిషేకము తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఆలయ చైర్మన్ గూడల శేషగిరిరావు కార్యదర్శి కత్తుల వెంకటరత్నం కోశాధికారి గడ్డం రత్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## త్వరలో మంచి పార్కు నిర్మాణం మంత్రి నారాయణ



**నెల్లూరు సిటీ.ఏప్రియల్.. 1/(విజ్ఞాన్ ప్రతినిధి )** నెల్లూరు నగరంలోని ప్రతి వార్డు లో ప్రజలు సాయంత్రం వేళ కాసేపు ప్రశాంతవాతావరణం లో గడిపేందుకు ఒక చక్కని పార్కు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర పట్టణ పురపాలక అభివృద్ధి శాఖ మంత్రి పొంగురు నారాయణ తెలిపారు.బుధవారం 45.డివిజన్ కళ్యాణి ఫీలిమ్స్ ఎదురు గా ఇటీవల ఆక్రమణ లు తొలగించి మున్సిపల్ స్టలం ను మేయర్ దేవరకొండ సుజాత తో కలిసి స్టలామును నాలుగు వైపులా పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ బీజేపీ నాయకురాలు రాజేశ్వరి ఇక్కడ సమస్య లు తన ద్రుష్టి కీ తీసుకోని వచ్చారాని త్వరలోనే పరిష్కారిస్తా మని అన్నారు.. ఇక మంచి ఆహ్లాద కరమైన వాతావరణం లో పార్క్ నిర్మాణం చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమం లో 45.డివిజన్ తెలుగు దేశం నాయకులు సృజన్, ఎద్దు మహేష్, లతాచౌదరి,మాధవి, డాక్టర్ పోకల రవి, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సురేష్ బాబూ, డాక్టర్ శ్రీరామ్ సతీష్, అనీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..


## నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన దారపనేని

**కనిగిరి విజ్ఞాన్ దినపత్రిక :**



కడప జిల్లా ఒంటిమిట్ట సీతా సమేత కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి బుధవారం విచ్చేసిన ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి, నారా దైవాన్ష్ లను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి తో తనకున్న పాత పరిచయాలను దారపనేని నెమరేసుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన శ్రీమతి నారా భువనేశ్వరిని టీటీడి చైర్మన్ బి.ఆర్ నాయుడు కుటుంబ సభ్యులు, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప వారి మాధవరెడ్డి, రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప వారి శ్రీనివాసులు రెడ్డి, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ , కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్, పులివెందుల ఇంచార్జి బీటెక్ రవి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి, కూటమి నాయకులు, రాజకీయ నాయకులు పలువురు అధికార ప్రతినిధులు, రాజకీయ నాయకులు నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## శ్రీ తల్పగిరి రంగనాథుని ఆలయంలో వైభవంగా పంగున్యుత్తర కల్యాణ మహోత్సవం



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరము, రంగనాయకులపేటలో వేంచేసియున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము నందు బుధవారం (01-04-2026) పంగున్యుత్తర కల్యాణ మహోత్సవం భక్తిప్రపత్తుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం 5:00 గంటలకు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ స్థల పురాణ పఠనము గావించారు. సాయంత్రం 6:00 గంటలకు శ్రీ స్వామి వారి కాశీయాత్ర ఉత్సవము, అనంతరం 6:30 గంటలకు ఎదురుకోలు ఉత్సవము కనులపండువగా జరిగాయి. రాత్రి 7:00 గంటలకు ప్రధాన ఘట్టమైన పంగున్యుత్తర కల్యాణమును అర్చక స్వాములు వేదమంత్రాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి శ్రీమతి మంగు జానకమ్మ ధర్మాదాయం తరపున దేవస్థానం వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ వేడుకలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి గారు, భక్తులు, సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత

**- రాష్ట్రాభివృద్ధికి దృఢమైన పునాది**
**- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లుకు లోక్ సభలో ఆమోదం పొందటంపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రాజధాని చట్టబద్ధతలో భాగస్వాములైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, యువ నేత మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు చెప్పారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచే చారిత్రాత్మక నిర్ణయమని, అమరావతి రాజధాని స్థాపన అనేది కేవలం పరిపాలనా అవసరం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి ఒక సంకల్పబలమన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల ఆశలు, రాష్ట్రాభివృద్ధి దిశగా ఉన్న ఆకాంక్షలకు ఇది ఒక న్యాయం చేసినట్టుగా భావిస్తున్నానని చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వస్తాయని, మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయనీ, ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు సాగేందుకు ఇది బాటలు వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాననీ, భవిష్యత్తులో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

## చిన్న కలవపల్లిలో శ్రీ ఆంజనేయస్వామి వార్షికోత్సవం





**విజ్ఞాన పత్రిక రాంబిల్లి రిపోర్టర్ కోటిని బాబురావు,** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం చిన్న కలవలపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం చేయడం జరిగింది గ్రామ భక్తులు ఉదయం నుండి ఆంజనేయస్వామికి పూజ కార్యక్రమాలు చేయడం జరిగింది మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం చేయడం జరిగింది భజన బృందం తోడపర్తి కార్యక్రమం విద్యుత్ అలంకారంతో అంగరంగ వైభవంగా శ్రీ పైడమ్మ యూత్ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయ కర్త శ్రీ కరణం ధర్మశ్రీ మరియు వైయస్సార్ పి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్రీ బొద్దపు గోవిందు మరియు వైసీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



వింజమూరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి హెలిపాడ్ వద్ద ఫ్లవర్ బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికిన ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్

# ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో 'గిరి' ముఖ్యమంత్రి సభ విజయవంతం

**- మరోసారి సత్తా చాటిన గిరి ఎమ్మెల్యే సురేష్**

**నెల్లూరు విజ్ఞాన్ పత్రిక రిపోర్టర్** వింజమూరు ముఖ్యమంత్రి సభ విజయవంత అవడంతో మరోసారి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సత్తా మరోసారి రుజువైంది. భారీ జన సమీకరణతో ముఖ్యమంత్రి ఆనందానికి హద్దు లేకుండా పోయింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాతూరు చెరువును బాగుచేసుకునేందుకు వింజమూరు ప్రజలు చూపిన చొరవను నేను ఎప్పుడూ మరచిపోనని, 30ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో తాను చేపట్టిన జన్మభూమి స్ఫూర్తిని వింజమూరు ప్రజలు మళ్లీ గుర్తుచేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా వింజమూరు ప్రజలను అభినందించారు. బుధవారం వింజమూరులో పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం మార్గమధ్యలో పాతూరు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సభలో సీఎం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ "70లక్షలు ఖర్చుపెట్టి రాత్రింబవళ్లు ప్రొక్లెయినర్స్, ట్రాక్టర్లు పెట్టి పాతూరు చెరువును అభివృద్ధి చేశారు. బ్రహ్మాండమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి చెరువును, చెరువు కట్టను అందంగా తయారుచేశారు. మీరు ఒక అడుగు వేస్తే...నేను వంద అడుగులు వేస్తాను" అని సీఎం చంద్రబాబు వింజమూరు ప్రజల స్ఫూర్తిని అభినందించారు. ప్రజల పనితీరును మెచ్చిన సీఎం, వెంటనే సోమశిల కాలువ నుంచి పాతూరు చెరువుకు నీటిని తీసుకొచ్చేందుకు రూ.34 కోట్లు మంజూరు చేశారు. ఆరునెలల్లో పనులు పూర్తి చేసి ఈ ఏడాది అక్టోబర్ లోపు పాతూరు చెరువును సోమశిల నీటితో నింపుతామని



ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నీటి వలన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. తాగునీరు, సాగునీరు పుష్కలంగా లభిస్తాయన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్, ఉదయగిరిలో అనడ్రోన్ సిస్టమ్స్ అనే రెండు రక్షణ రంగ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటితో ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. ఒకప్పుడు ఉదయగిరి అంటే వలసలు వెళ్లే ప్రాంతమని, ఇప్పుడు పరిశ్రమలకు గమ్యస్థానంగా ఉదయగిరిని తీర్చిదిద్దుతామని, బయటప్రాంతాల్లో ఉన్న ఉదయగిరి వాసులందరూ తిరిగి ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకురావాలని సీఎం పిలుపునిచ్చారు. అలాగే ఉదయగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

# త్వరలో మంచి పార్కు నిర్మాణం మంత్రి నారాయణ

**. నెల్లూరు సిటీ.ఏప్రియల్.. 1/ విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్**



నెల్లూరు నగరంలోని ప్రతి వార్డు లో ప్రజలు సాయంత్రం వేళ కాసేపు ప్రశాంత వాతావరణం లో గడిపేందుకు ఒక చక్కని పార్కు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర పట్టణ పురపాలక అభివృద్ధి శాఖ మంత్రి పొంగురు నారాయణ తెలిపారు. బుధవారం 45.డివిజన్ కళ్యాణి ఫీలిమ్స్ ఎదురు గా ఇటీవల ఆక్రమణ లు తొలగించి మున్సిపల్ స్థలం ను మేయర్ దేవరకొండ సుజాత తో కలిసి స్థలామును నాలుగు వైపులా పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ బీజేపీ నాయకురాలు రాజేశ్వరి ఇక్కడ సమస్య లు తన దృష్టి కీ తీసుకోని వచ్చారాని త్వరలోనే పరిష్కారిస్తా మని అన్నారు.. ఇక మంచి ఆహ్లాద కరమైన వాతావరణం లో పార్క్ నిర్మాణం చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమం లో 45.డివిజన్ తెలుగు దేశం నాయకులు సృజన్, ఎద్దు మహేష్, లతాచౌదరి,మాధవి, డాక్టర్ పోకల రవి, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సురేష్ బాబూ, డాక్టర్ శ్రీరామ్ సతీష్, అనీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# కందుకూరులో పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**-లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, నగదు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**- ప్రకాశంకాలనీ, రెవెన్యూ కాలనీల్లో పంపిణీ కార్యక్రమం**

**కందుకూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్ట్ :** కందుకూరు పట్టణం 9వ వార్డు ప్రకాశంకాలనీ మరియు రెవెన్యూ కాలనీల్లో.... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. 30 మందికి పైగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వారికి పింఛన్ నగదు అందించారు. అమ్మా ! ఆరోగ్యం ఎలా ఉంది... ప్రతి నెలా ఒకటవ తేదీన పింఛన్ డబ్బులు ఇస్తున్నారా... పిల్లలు ఏం చేస్తున్నారు... పథకాలు సక్రమంగా అందుతున్నాయా... ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి... అంటూ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు, దివ్యాంగులు... పింఛన్ డబ్బులు అందుకుంటూ మురిసిపోయారు. కూటమి ప్రభుత్వం పెంచి ఇస్తున్న పింఛన్ డబ్బులతో సంతోషంగా ఉన్నామని, మందులు, ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నామని ఎమ్మెల్యేతో తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చల్లగా ఉండాలని, పెద్ద కుమారుడిలాగా తమ బాగోగులు చూసుకుంటున్నారని సంతోషంగా మాట్లాడారు. తమకు ప్రభుత్వ పథకాలు సక్రమంగానే అందుతున్నాయని... తమ చుట్టుపక్కల కొత్త అభివృద్ధిని చూస్తున్నామని స్థానికులు ఎమ్మెల్యేతో చెప్పారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు బదులిస్తూ... మీ అందరి ఆశీర్వాదాలే తనను ముందుకు నడిపిస్తున్నాయని, ప్రభుత్వ సహకారంతో మరిన్ని మంచి పనులు చేసి, 2029 ఎన్నికల్లో మీ ముంగిటకు వస్తానని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబుగారు వందల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఆయనకు అందరూ సపోర్టుగా నిలవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, స్థానిక నాయకులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, వార్డు అధ్యక్షులు పర్సు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చదలవాడ ఇమ్మానియేలు, చేవూరి రమేష్, జడ పోతయ్య, వంకాయలపాటి



కోటేశ్వరరావు, ఉచ్చులూరి నిరంజన్, పర్సు కోటయ్య, అత్యాల నిరంజన్, గంధం సన్నీ, కంచర్ల గోపి, దామా కోటేశ్వరరావు, అత్తోట మాల్యాద్రి, దూదిపల్లి మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, వడ్డెళ్ళ రవిచంద్ర, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీను, చుండూరి శ్రీను, జియవుద్దీన్, కోట కిషోర్, మురారిశెట్టి సుధీర్, భవనాసి వెంకటేశ్వర్లు, అత్తింటి శివకృష్ణ పీలా శ్రీను, పసుపులేటి రమణయ్య, రాయపాటి శ్రీను, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిలిప్పీన్స్‌లో ఎనర్జీ ఎమర్జెన్సీ!

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ప్రపంచమంతా విస్తరిస్తున్నది. ముఖ్యంగా ఆగ్నేయాసియాలో ఇంధన అత్యవసర పరిస్థితి ప్రారంభమైంది. ఈ క్రమంలో మార్చి 24న ఫిలిప్పీన్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ జాతీయ ఇంధన ఎమర్జెన్సీని ప్రకటించారు. ఇరాన్‌తో యూఎస్–ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన తర్వాత ఇంధన కొరత ఆ దేశంపై తీవ్రంగా పడింది. నెల రోజుల వ్యవధిలో పెట్రోల్ ధరలు 50 శాతానికి పైగా పెరిగాయి. ఇక డీజిల్ ధరలైతే మరీ ఘోరం. ఇదే కాలానికి డీజిల్ ధరలు ఇంచుమించు రెట్టింపయ్యాయి. దీంతో అధ్యక్షుడు మార్కోస్ ఒక కమిటీని ఏర్పాటు చేసి పెరిగిన ధరల ప్రభావం ఏయే రంగాలపై పడింది, ప్రైవేట్ రంగం శిలాజ ఇంధన వాడకం తగ్గింపుపై అన్వేషించాల్సి మార్గాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. 30 రోజుల పాటు బియ్యం ధరపై గరిష్ఠ పరిమితిని విధించాలని యోచిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అలాగే చమురుపై ప్రభుత్వ పన్నులు రద్దు చేయాలన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అయితే ప్రభుత్వం విధించిన ఆంక్షలు, పరిమితుల పట్ల రవాణా, మరికొన్ని రంగాల కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# బద్దలవుతున్న వైసీపీ కంచుకోట

**-పసుపుమయంగా మారుతున్న బద్దిపూడి**

**-ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టీడీపీలో చేరిన 53 కుటుంబాలు**

**-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**కందుకూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** దశాబ్దాలనుంచి కాంగ్రెస్, ఆ తరువాత వైసిపికి కంచుకోటగా నిలిచిన ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలో... తెలుగుదేశం గాలి బలంగా వీస్తోంది. గత ఎన్నికలకు ముందు ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. ఎమ్మెల్యే కృషి, అభివృద్ధి పాలన చూసి... ఈ 20 నెలల్లో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిపోయారు. తాజాగా మరో 53 కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం చేరికల కార్యక్రమం జరిగింది. బద్దిపూడి గ్రామానికి చెందిన గూడూరు రాజేంద్రరెడ్డి, తాటిపర్తి కృష్ణారెడ్డి, చిరే వెంకట సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కూనం



మాల్యాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి, చేజర్ల శంకరరెడ్డి, గుండాల సింగారెడ్డి, బల్లికూర వెంకటేశ్వర్లు, దద్యాసి మాలకొండయ్య, శ్రీను, అన్నవరపు వెంకటేశ్వర్లు, తన్నీరు రాంబాబు, విష్ణు, తాటితోటి మాలకొండయ్య, చినమాలకొండయ్య, మంచాల కోటేశ్వరరావు, వింజమూరు ఏడుకొండలు, ఉరందూరి శ్రీహరి, నల్లబోతు తిరుపతి, పొట్లూరి రామారావు, ఆచారపు వెంకటేశ్వర్లు, మెండా ఆదెయ్య, దాసరి తిరుపతి సహా మొత్తం 53 కుటుంబాల వారు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత వైసిపి పాలనలో అభివృద్ధి అన్నదే చూడలేకపోయామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూర్తిగా అభివృద్ధిపై దృష్టిపెట్టిన విధానం తమకు బాగా నచ్చిందన్నారు. బద్దిపూడితోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఇంటూరి మార్క్ పాలన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి నాగేశ్వరరావు గెలుపు కోసం కష్టపడతామని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ పార్టీలకతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. బద్దిపూడి గ్రామస్తులు తనపై చూపిస్తున్న అభిమానాన్ని మరచిపోనని, కొత్తగా పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం తప్పక ఉంటాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బద్దిపూడిలో పసుపు జెండా ఎగరాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కూనం బ్రహ్మానంద రెడ్డి, ఇతర నాయకులు తెల్లబాటి ఆదినారాయణ, గూడూరు రాజేంద్ర రెడ్డి, బండి తిరుపతిరెడ్డి, దమ్ము రవికుమార్, కూనం తాతిరెడ్డి, చేజర్ల సందీప్ రెడ్డి, తాటితోటి శ్రీనివాసులు, తన్నీరు అంకమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ ట్యాక్స్‌తో కాంగ్రెస్ దోడీ

ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట తెలంగాణలో కాంగ్రెస్ దోపిడీకి పాల్పడుతున్నదని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఏ ఆకాంక్షల కోసం తెలంగాణ సాధించుకున్నామో, ఆ లక్ష్యం నెరవేరడం లేదని మండిపడ్డారు. రాష్ట్రా న్ని కాంగ్రెస్ అప్పుల కుప్పగా మార్చి ందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ పోరాటాన్ని నవ్వులపాలు చేసేలా నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏపీలో 8 విమానాశ్రయాలుఉంటే, తెలంగాణలో ఒక్కటే ఉందని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వాలు తెలంగాణను నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు.

# నాటో నుంచి అమెరికా ఎగ్జిట్!

ఇరాన్‌తో సాగిస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వడంపై ఐరోపా మిత్రదేశాల నుంచి వరుస ఎదురుదెబ్బలు తిన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవస్థాపక సభ్యదేశంగా ఒకప్పుడు అమెరికా ఏర్పాటు చేసిన సైనిక కూటమి నాటో నుంచి నిష్క్రమించాలన్న సంచలన ఆలోచనను బయటపెట్టారు. ఇరాన్‌తో యుద్ధంలో తమతో చేతులు కలుపడానికి నిరాకరించిన తర్వాత నాటో నుంచి అమెరికాను బయటకు తీసుకురావాలని యోచిస్తున్నట్లు టెలిగ్రాఫ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో చేస్తున్న యుద్ధంలో నాటో దేశాల నుంచి ఎటువంటి సహాయం లేదని ఇటీవల పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. నాటో నుంచి తనకు ఎటువంటి సహాయం అవసరం లేదని తెగేసి చెప్పారు. నాటో సైనిక కూటమిని కాగితం పులిగా టెలిగ్రాఫ్ ఇంటర్వ్యూలో అభివర్ణించిన ట్రంప్ ఈ కూటమి నుంచి బయటపడాలన్న ఆలోచనను పునఃపరిశీలించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఇరాన్ యుద్ధం తర్వాత నాటోలో అమెరికా సభ్యత్వం గురించి పునరాలోచిస్తారా అన్న ప్రశ్నకు తాను నాటోతో ఎన్నడూ అంట కాగలేదని ఆయన తెలిపారు. అది కాగితం పులి అన్న విషయం తనకు ఎప్పటి నుంచో తెలుసని, ఆ విషయం పుతిన్‌కు కూడా తెలుసని ట్రంప్ చెప్పారు. పశ్చిమ దేశాల్లోని తన మిత్ర దేశాల నుండి ఎదురైన పలు ఎదురుదెబ్బలు, ముఖ్యంగా ఫిబ్రవరి 28 తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో నాటో దేశాల పట్ల ట్రంప్ తీవ్ర అసంతృప్తితో రగులుతున్నారు. హొర్ముజ్ జలసంధిపై ఇరాన్ దిగ్బంధాన్ని తొలగించే ప్రయత్నాల్లో పాలుపంచుకోవాలని ట్రంప్ ఐరోపా దేశాలకు, వాటి యుద్ధనౌకలకు పిలుపు ఇచ్చినపుడు ఒక్క దేశం కూడా సానుకూలంగా స్పందించలేదు. ఇరాన్‌తో పోరాడుతున్న అమెరికా యుద్ధ విమానాలకు తమ గగనతలాన్ని స్విట్జర్లాండ్, స్పెయిన్ నిరాకరించాయి. సిసిలీలోని స్థావరాల్లో దిగాలని కోరుతున్న అమెరికా విమానాలకు ఇటలీ కూడా అనుమతి నిరాకరించింది.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.